నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | సోమవారం 27 నవంబర్ 2023 www.ntnews.com

అటుఇటు ఆకు పచ్చని పొలాలు
మధ్యలో నల్లని డాంబరు రోడ్డు
పక్షుల కిలకిలలు చెరువులో చేపలు
మనసు నిండుగా కనులపండుగ

రైతుల నుంచి కోతుల దాకా
పుట్టుక నుంచి తుద దాకా సాలత్‌లు
ఇంత చేసిన కారును కాదని
కుదుటపడ్డ తెలంగాణను ఆగం చేయవద్దు

-బి.అనసూయ

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

- అక్షరానికి ఆపద
- చూసినారె సాహితీ సంపద




సిరిసిల్ల పట్టణంలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఇది. ఇక్కడ నామమాత్రంగా ఏవో కొన్ని పాఠ్యపుస్తకాలు, రెండు మూడు సాహితీ రచనలు, ఒకట్రెండు దినపత్రికలు మాత్రమే అందుబాటులో ఉండేవి. ఇక్కడి భవనం కూడా శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులు ఊడిన సందర్భాలూ అనేకం. వర్షం పడిందంటే ఆ రోజు లైబ్రరీకి సెలవే. అక్కడిదాకా వచ్చిన పఠనాభిలాషులు ఉసూరుమంటూ తిరుగుముఖం పట్టేవారు. గ్రంథాలయాల అభివృద్ధి గురించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకోకపోవడమే ఈ దుస్థితికి కారణం.




తెలుగు నుడికారాన్నీ, సొంపైన సాహిత్యాన్నీ అమితంగా అభిమానించే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక గ్రంథాలయాలకూ మహర్దశ పట్టింది. ఉమ్మడి పాలనలో ఇరుకు గదిలో ఇమిడిన సిరిసిల్ల గ్రంథాలయం తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా మారింది. పుస్తకాలయాలను దేవాలయాలుగా భావించే కేసీఆర్ దీని బాగు కోసం 3.60 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ముంబై ఏషియాటిక్ లైబ్రరీకి నమూనాగా దీన్ని తీర్చిదిద్దారు. సెంట్రల్ ఏసీ, కాన్ఫరెన్స్ హాల్, డిజిటల్ లైబ్రరీ, వందలాది పుస్తకాలతో ఇప్పుడిది కొలువుదీరింది. జిల్లాకు చెందిన ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి పేరిట దీనికి సినారె స్మారక మందిరంగా నామకరణం చేశారు.

ద లీడర్..



# శత్రువుకైనా సాయం చేసే తత్వం..

### జనం గుండెల్లో గంగుల సేవలు పదిలం..

### నాలుగు 108 వాహనాల వితరణ

### రైతుల కోసం రెండు రైతువేదికల నిర్మాణం

రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్.. కరీంనగర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు. కౌన్సిలర్, కార్పొరేటర్, ఎమ్మెల్యే, మంత్రిగా ఇక్కడి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఓటమి ఎరుగని నేత. మంచితనం, మానవత్వం ఉన్ననేత. తన నియోజక వర్గ ప్రజలకే కాకుండా ఆపదలో ఉన్న ఎవరినైనా ఆదుకునేందుకు ముందుకు వచ్చే వ్యక్తిత్వం ఆయన సొంతం. ఆయనను కరీంనగర్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారు.

కరీంనగర్ ప్రజలకు, ఆఖరికి శత్రువుకైనా సహాయ చేయడంలో మంత్రి గంగుల కమలాకర్ ముందుంటారు. ప్రపంచమంతా కరోనా భయంతో వణికిపోతున్న రోజుల్లో ఆయన ప్రజల మధ్యనే ఉండి సేవలు అందించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు నాలుగు 108 వాహనాలను తన సొంత డబ్బులతో అందించారు. అందులో అధునాతన వైద్య పరికరాలు అమర్చారు. కరీంనగర్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్న ఈ వాహనాలు ఇప్పుడు జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఆపదలో ఉన్న ప్రజలను దవాఖానలకు తరలించేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

### నాలుగో విజయం కోసం..

ఉద్యమ నేత కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ నియోజకవర్గంలో ఇప్పటికే హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. పార్టీ అధిష్ఠానం నాలుగో సారి కూడా ఆయనకే అవకాశం కల్పించింది. తాను చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. గంగులపై పోటీ చేయాలంటే పోచమ్మ గుడి ముందు కట్టేసిన పొట్టేలు లెక్కనేనని ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీ రామారావు చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గంలో చర్చకు దారితీశాయి. ఇది అక్షరాల నిజమని ప్రజలు అంటున్నారు.



## రైతులంటే ఎనలేని ప్రేమ..

మంత్రి గంగుల కమలాకర్‌కు రైతులంటే ఎనలేని ప్రేమ. రైతు బిడ్డగా వారి సమస్యలపై స్పందించడంలో ముందుంటారు. 2009లో తాను మొదటి సారి ఎమ్మెల్యే అయినపుడు ఇక్కడ అంతట దుర్భిక్ష పరిస్థితులు ఉండేవి. సాగు నీటి కోసం రైతులు అల్లాడి పోయేవారు. కరెంట్ లేక అష్టకష్టాలు పడేవారు. అలాంటి సందర్భంలో ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి రైతుల పక్షాన నిలిచారు. సాగు నీటికోసం ఏకంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎల్ఎండీ రిజర్వాయర్ రెగ్యులేటర్ వద్ద ఇసుక బస్తాలు వేసి నీటి తరలింపును అడ్డుకున్నారు. తన జిల్లా రైతులకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే మిగతా జిల్లాల రైతులకు ఇవ్వాలని ఆ రోజుల్లోనే నినదించారు. కరెంట్ కోసం రైతులతో కలిసి ఆందోళనల్లో పాల్గొనేవారు. ఆయన ఆందోళనలో పాల్గొన్నాడంటే ప్రతి రైతుకూ కొండంత ధైర్యం వచ్చేది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొని రైతుల సమస్యలపై ఎలుగెత్తేవారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల కోసం ఆయన అహర్నిషలు పాటుపడుతున్నారు. తన అన్న గంగుల ప్రభాకర్ మరణించగా ఆయన పేరుతో కరీంనగర్ మండలంలోని ముగ్దుంపూర్‌లో, కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో రెండు రైతు వేదికలు తన సొంత డబ్బులు రూ.44 లక్షల ఖర్చులతో నిర్మించి రైతుల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. అందుకే కరీంనగర్ రైతులు ఆయనను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటున్నారు.

# కాంగ్రెస్ మారణహోమం



భువనగిరిలో విద్యార్థుల ప్రదర్శన

### అంతా ఢిల్లీ కుట్రే

హింసకు పాల్పడే వారి నుంచి ప్రజలను కాపాడేందుకే తెలంగాణ నాయకులను నిర్బంధించామని, ఢిల్లీ పెద్దల సూచనల తోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ప్రజలు రోడ్డెక్కితే అడ్డగించే పోలీసులు ఈ గూండాలను మాత్రం అడ్డగించకుండా ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి

దాడి చేసేందుకు ఆంధ్రాప్రాంతం నుంచి వస్తున్న ఆరు లారీలను కోదాడ సమీపంలోని నల్లబండ దగ్గర పోలీసులు నిలిపివేశారు. మరిన్ని లారీల్లో దుండగులు వస్తున్నట్టు తెలుసుకున్న స్థానికులు కోదాడలో గస్తీ కాశారు. వీరిపై పోలీసులు జనవరి 29న కాల్పులకు తెగబడగా ఇద్దరు మరణించారు. నలుగురు గాయపడ్డారు.

### సైన్యం గుప్పిట్లో తెలంగాణ

జనవరి 15 నుంచి మూతబడిన పాఠశాలలు ఫిబ్రవరి 17న తెరుచుకున్నాయి. బడులకు వచ్చిన విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఊరేగింపు తీశారు. పలుచోట్ల పోలీసులతో తలపడ్డారు. రైళ్లు, బస్సులపై రాళ్లు రువ్వారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. వీటిని అణచివేసేందుకు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, కోదాడ, నాగార్జునసాగర్ మొదలైన పట్టణాల్లో సైన్యాన్ని మోహరించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలను భయపెట్టేందుకు కవాతు చేయించారు. అలాంటి పరిస్థితుల్లో మార్చి 3న తెలంగాణ బంద్ విజయవంతంగా జరిగింది. ప్రత్యేక తెలంగాణ కోసమే ఉద్యమించాలని విద్యార్థులు, ఉద్యోగులు క్విట్ తెలంగాణ నినాదం అందుకున్నారు. తెలంగాణ సాధించేదాకా తరగతులను బహిష్కరించాలని ఉస్మానియా విద్యార్థులు తీర్మానించారు. 'మేము విడిపోతాం' అన్న నినాదాలు అసెంబ్లీలో మార్మోగాయి.

### సికింద్రాబాద్ కాల్పులు

తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా 1969 ఏప్రిల్ 4న సికింద్రాబాద్, ఆర్పీ రోడ్‌లో కొందరు సమైక్యాంధ్ర సమావేశాన్ని తలపెట్టారు. దానిని నిరసిస్తూ వేలాదిమంది తెలంగాణవాదులు ప్రదర్శనగా రోడ్డెక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. నిరసనకారులను లాఠీలు విరిగేలా కొట్టారు. ఆపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇండ్లలోకి చొరబడి మరీ సాధారణ పౌరులనూ చితకబాదారు. బుల్లెట్ల వర్షం కురిపించారు. ఓ బిచ్చగాడి కాలులోకి తూటా దూసుకుపోగా, వైద్యులు కాలును తొలగించారు. ఈ కాల్పుల్లో ప్రకాశ్‌రావు, రాములు, మరొకరు చనిపోయారు. 30 మందికి పైగా గాయపడ్డారు. కాల్పులకు నిరసనగా తెలంగాణ బంద్ జరిగింది. బస్సులు తగులబెట్టారు. సికింద్రాబాద్ అమరులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 7న నిజాం కళాశాల మైదానంలో సభకు తెలంగాణ నేతలు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఈ సమావేశానికి భయపడి అన్ని జిల్లాల్లో తెలంగాణ ప్రజా సమితి నాయకులు, విద్యార్థి నాయకులు, తెలంగాణ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీసులు 400 మందిని అరెస్ట్ చేశారు.

### సీఎం గో బ్యాక్ అన్నందుకు..

ఉద్యమానికి రక్తపు మరకలు అద్దిన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా తెలంగాణ అంతటా ఆందోళనలు వెల్లువెత్తాయి. నాగర్‌కర్నూల్ వెళ్తున్న సీఎంకు దారిపొడువునా నల్లజెండాలు, ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు విద్యార్థులు. జడ్చర్ల సమీపంలో జడపల్లి దగ్గర నిరసనలో పాల్గొన్న విద్యార్థులను ఓ పోలీసు అధికారి జుట్టుపట్టుకొని కొట్టాడు. విద్యార్థులు రాళ్లు రువ్వడంతో... పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు అసువులు బాశారు.

***

జైళ్లలో ఉన్న నేతలు, విద్యార్థులను ఏప్రిల్ 28న విడుదల చేశారు. మే 1న 'కోర్కెల దినం' జరపాలని తెలంగాణ ఉద్యమకారులు నిర్ణయించారు. దీనిని భగ్నం చేసేందుకు పోలీసులు నేతలను ముందే అరెస్టు చేశారు. అయినా ప్రజలు పోలీసుల కళ్లుగప్పి చార్మినార్ ప్రాంతానికి చేరుకున్నారు. వారిని చెదరగొట్టడానికి బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. అఫ్జల్‌గంజ్, చుడీ బజార్‌లో పోలీసులు కాల్పులు జరపగా ఆరుగురు గాయపడ్డారు. ప్రజలు పోలీసు స్టేషన్లు, జీపులు తగులబెట్టారు. పోలీసులు కాల్పులకు దిగడంతో ఇద్దరు మరణించారు. మే1న కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఖైరతాబాద్ చౌరస్తాలో పోలీసులు అడ్డగించారు. ప్రజలు రైలు పట్టాలపై ఉండి పోలీసులపై రాళ్లు రువ్వారు. రాజ్‌భవన్ సాక్షిగా పోలీసులు కాల్పులు జరిపారు. విద్యార్థి నాయకుడు ఉమేందర్ రావు, మరో ముగ్గురు మరణించారు.

### కాంగ్రెస్ కిరాయి గూండాలతో..

జూన్ 2న అణచివేత వ్యతిరేక దినం సందర్భంగా తెలంగాణ అంతటా ఆందోళన జరిగింది. దీనిని అడ్డుకునేందుకు ప్రభుత్వం గూండాలను ప్రయోగించింది. మరోవైపు పోలీసులు జరిపిన కాల్పుల్లో అయిదుగురు మరణించారు.

### చేర్యాల కాల్పులపై కట్టు కథలు

ప్రత్యేక తెలంగాణకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచించింది. ప్రజలు నిర్బంధాలను లెక్కచేయక ఉద్యమిస్తూనే ఉన్నారు. చేర్యాలలో ఏప్రిల్ 22న 'జై తెలంగాణ' అని నినాదాలు చేస్తూ వేలాది మంది బయలుదేరారు. పోలీస్ స్టేషన్ ఎదుట మంత్రుల దిష్టిబొమ్మలను తగులబెట్టారు. వారిపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మరణించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌పై రాళ్లు విసిరితే పోలీసు వాహనం తగులబెట్టారని, ప్రతిగా కాల్పులు జరిగినట్లు కొన్ని పత్రికలు చేర్యాల ఘటనపై కట్టుకథలు ప్రచురించాయి.

### రక్త తర్పణం

జూన్ 4న వేలాది మంది తెలంగాణ ఆందోళనకారులు రోడ్లెక్కారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ దింపిన గూండాలు నిరసనకారులపై విరుచుకుపడ్డారు. పోలీసులూ గూండాలకే మద్దతిచ్చారు. పగలంతా సాగిన ఈ వీధి పోరాటం రాత్రి కర్ఫ్యూ ఉన్నా కొనసాగింది. ఈ ఘటనలో అనేక ఆస్తులు ధ్వంసమయ్యాయి. పాతబస్తీ నూర్ బజార్లో ఆందోళనకారులకు, పోలీసులకు ఘర్షణ జరిగింది. కాల్పులు మొదలయ్యాయి. ఆ సమయంలో వీధిలో ఆడుకుంటున్న బిడ్డను కాపాడబోయిన న్యాయవాది వెంకటేశ్వరరావు తలకు బుల్లెట్ తగిలింది. పోలీసు తూటాలు ఓ ఇంట్లో పాఠాలు చదువుకుంటున్న 16 ఏళ్ల బాలుడి ప్రాణాలు బలిగొన్నాయి. ఆ రోజు రాష్ట్రపతి రోడ్‌లో మూడుసార్లు కాల్పులు జరిగాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, గాంధీ హాస్పిటల్, కాచిగూడ, బోయిగూడ, లాల్‌దర్వాజా, సుల్తాన్ బజార్, మలక్‌పేట, రైన్ బజార్‌లలో కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో ఎనిమిది మంది మరణించారని పోలీసులు ప్రకటించారు. 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని ఉద్యమకారులు పేర్కొన్నారు. నగరంలో 36 గంటల కర్ఫ్యూ ప్రకటించారు. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారు. ఇరు ప్రాంతాల కాంగ్రెస్ నాయకులతో చర్చించారు.

### పోలీస్ గూండాగిరి

ఇందిర వచ్చినా ఉద్యమంపై కాంగ్రెస్ వైఖరి మారలేదు. జూన్ 5న కూడా ప్రజా ఆందోళన కొనసాగింది. విద్యార్థులు పరీక్షలకు హాజరు కావద్దని నిర్ణయం తీసుకున్నారు. కర్ఫ్యూని ఉల్లంఘించారని వందల మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు సార్లు నగరంలో కాల్పులు జరిగాయి. అరెస్టయిన వారిలో ఒకరు కస్టడీలో మరణించారు. ప్రభుత్వంఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు రాంనగర్, చాదర్‌ఘాట్‌లోని గుడిసెలను గూండాలతో తగులబెట్టించింది.

జూన్ 26న గౌలిగూడ (హైదరాబాద్), బాన్సువాడ, నిజామాబాద్‌లో జరిగిన కాల్పుల్లో ఒక్కొక్కరు మరణించారు. గౌలిగూడ కాల్పుల్లో సిటీ కాలేజీ విద్యార్థి మరణించాడు. మరో విద్యార్థి గాయపడ్డాడు. జూలై 7 తెలంగాణ బంద్ సందర్భంగా వరంగల్, పురానపూల్‌లోనూ పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో మరో ఇద్దరు చనిపోయారు. ఈ రక్తసిక్త పోరాటంలో లెక్కకు అందని మరణాలెన్నో. చరిత్రకెక్కని త్యాగాలెన్నో. ఆ చరితార్థుల త్యాగాల స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమం చిగురించింది. ప్రత్యేక తెలంగాణను సాకారం చేసుకున్నది.



మహబూబ్‌నగర్‌లో...

### ఒకే కుటుంబంలో నలుగురు బలి

'తెలంగాణ బంద్' నిర్వహించాలని తెలంగాణ ప్రజా సమితి, విద్యార్థి కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చాయి. జూన్ 3న జంట నగరాల్లో వేలాది మంది వీధుల్లోకి వచ్చారు. అడుగడుగునా ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రజలు రాళ్లురువ్వుతూ ప్రతిదాడికి దిగారు. బస్తీల్లోని పిల్లలు పోలీసులతో బాహాబాహీ తలపడ్డారు. ఉద్యమకారుల్ని వెనకడుగు వేయించేందుకు పోలీసులు 12 సార్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పులో ఆరుగురు చనిపోయారని పోలీసులు ప్రకటించారు. మరుసటి రోజూ కాల్పులు జరిగాయి. తలుపులు, కిటికీల గుండా దూసుకుపోయిన తూటాలకు ఇంట్లో టీ తాగుతున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు.

ఫన్‌టాస్టిక్

## కాంగ్రెస్ ప్రేమంటే అట్లుంటది...

ప్రియాంక నెహ్రూ పక్కనున్న హస్తం చోటా నేతను, మనం ఎక్కడున్నాం?... అని అడిగింది.

'మేడం... మనం తెలంగాణలోని హుస్నాబాద్‌లో ఉన్నాం. కరీంనగర్ జిల్లా అంటే మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పుట్టిన గడ్డ. దేశంలోని బంగారాన్ని బ్రిటన్ లో తాకట్టుపెట్టి బతుకుతున్న రోజుల్లో ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని కాపాడిన తెలంగాణ బిడ్డ అంటూ ఇంకా చెప్పబోతుంటే... ప్రియాంక ముఖం చిట్లించుకొని, 'ఆ పేరంటే మాకు చిరాకు... ఆపవయ్యా సోది'

'ఆ విషయం తెలుసు మేడం... కానీ ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి. కరీంనగర్‌లో ప్రచారం చేస్తూ ఆయన పేరు చెప్పకపోతే బాగోదు...' అన్నాడు ఇబ్బందిగా.

'సరే... సరే... చెబుతాను. తెలంగాణ ప్రభుత్వం పీవీ లాంటి అపర మేధావిని పట్టించుకోలేదు. చిన్నచూపు చూసింది. తెలంగాణ మహనీయుల మీద ఇదేనా గౌరవం అని నిలదీస్తాను.'

'వద్దు మేడం... పీవీని మనం మరచిపోతే రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం పీవీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నది. పీవీ కుటుంబాన్ని మనం మరచి పోతే కేసీఆర్ మాత్రం ఆయన కుమార్తెను ఎమ్మెల్సీని చేసి గౌరవించారు.

'మరేం చెప్పమంటావ్? నిజానికి పీవీ పేరు ఎత్తితేనే మా ఇంట్లో అందరికీ చిరాకు... అలాంటి వారి గురించి ఇక ఏం మాట్లాడాలి?'

'అదేదో పాల ప్రకటనలో చెప్పినట్టు, మాకు పీవీ అంటే చాలా ఇష్టం. పొద్దున లేవగానే పీవీని తలుచుకుంటాం అని చెప్పండి. ఎన్నికలు, అదీ పీవీ సొంత రాష్ట్రమైన తెలంగాణలో, మనసుకు కష్టమైనా తలచుకోవాలి మేడం.




'సర్లే ఏడవకు. ఏదో ఒక మీటింగ్‌లో చెబుతాలే ...'

'కరీంనగర్ గడ్డపై నిలబడి మాట్లాడుతున్నందుకు సంతోషంతో ఒళ్లు పులకిస్తున్నది. ఈ జిల్లా బిడ్డ పీవీ నరసింహారావు అంటే మా కుటుంబానికి ఎంతో ఇష్టం...' అంటూ ప్రియాంక నెహ్రూ ఉపన్యసిస్తుంటే, స్టేజీ పైన వెనుక నుంచి చిన్నగా నవ్వులు వినిపించాయి.

ఉపన్యాసం ముగించి గెస్ట్ హౌస్‌కు వచ్చిన ప్రియాంక నెహ్రూ పార్టీ లీడర్‌లతో 'మీరంతా నేను మాట్లాడుతుంటే నవ్వారు ఎందుకు?...' అని అడిగింది.

'పీవీ మరణించినప్పుడు మృతదేహాన్ని ఢిల్లీలో పార్టీ ఆఫీస్‌కు తీసుకువస్తే లోనికి రానివ్వలేదు. గంట సేపు బయటే వేచి ఉండేలా చేశారు. అప్పటి సీఎం వైయస్ఆర్ కు ఫోన్ చేసి ఎలాగైనా వెంటనే హైదరాబాద్ తీసుకువెళ్లమని ఒత్తిడి తెచ్చారు. అటు నుంచి అటే హైదరాబాద్ పంపించారు కూడా. ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా ఉండేందుకు ఆ రోజు చేసిన హడావుడి గుర్తుకు వచ్చింది.

చివరకు హైదరాబాద్‌లో కూడా సక్రమంగా దహన సంస్కారాలు జరపలేదు. పీవీ కుటుంబ సభ్యులను పిలిచి హైదరాబాద్ తీసుకువెళ్లండి అని ఒత్తిడి తెచ్చారు. మీరేమో పీవీ అంటే మా కుటుంబానికి ఎంతో ప్రేమ అని ఏ మాత్రం మొహమాటం లేకుండా ప్రసంగిస్తుంటే నవ్వు ఆగలేదు.'

'చూడండి లీడర్స్... రాజకీయం అంటే సినిమా వాళ్ల కన్నా ఎక్కువ నటించాలి తప్పదు. నేనూ అదే చేశా'

'కానీ, జనం కూడా మన హస్తం మీద ప్రేమ నటిస్తున్నారేమో అనిపిస్తుంది'

■ మురళి